

# నా దేశంలో ఒక భాగమిది

శాతస్త్

"మంగళా.. అపర్ణాహం దాటి పోతుంది అమ్మా..." పద్మాసనంలో కూర్చొని ధ్యానసముద్రంలో మునిగిన అంతర్ధాన స్వాముల వారు అతి ప్రశాంతంగా తమ పద్మనేత్రాలు కదిల్చి గంభీరస్వరంతో పలికారు.

మంగళ మోములో నందివర్ధనాలు విచ్చి విరిశాయి.

స్వాములవారి శిష్యాగ్రేసరుడు అనతిదూరంలో నిలుపుతున్న మయూరపింఛపు వింజామరను నియమితస్థలంలో పదిలంగా నిలిపింది. స్వామి పాదారవిందాన్ని కుసుమలతో తుడిచేసింది. కమండలంలోని మంత్రతీర్థాన్ని మూడుమార్లు చిలకరించింది.

"ఆనతికై దోసిలొగ్గిన స్వామి.. కటాక్షించి కరుణను వర్షించవలసిందిగా..." వినమ్రస్వరంతో అని, మోకాళ్ళమీద నిల్చొని, చేతులుచాచి దోసిలి పట్టింది మంగళ.

స్వామి నవ్వి నవ్వనట్లుగా పెదవులు కదిలించి ప్రక్కనే తామరాకు దొన్నెలో వున్న విభూతిలో కొంత బొటనవ్రేలితో పట్టి మంగళ నొసటిపై వుంచారు.

మంగళ మునివేళ్ళ హస్తాలతో స్వామి పాదాలను ముద్దాడి లేచి ఆ గంటను మ్రోగించింది.

పర్ణశాల వెలుపల స్వామి దర్శనానికై వేచియున్న భక్తకోటి జేగంట మ్రోతకు వులిక్కిపడింది. బారుగా పూర్తిల్లింది.

తమ పాపాలు తరగాలని కోరువారు ప్రతిరోజూ ఫల పుష్పాదులతో, మొక్కుబడులతో, అంతకంటె విలువైన నిల్వల పళ్ళాలతో స్వామిదర్శనానికై వేచివుండాలి. వాళ్ళలో ఒక వ్యక్తికిమాత్రమే స్వామి దర్శనం లభిస్తుంది. అతనెవరయ్యేదీ ఎవరికీ తెలీదు. గరీబుకావొచ్చు. నవాబుకావొచ్చు. అదంతా స్వామి అనుగ్రహం. అతనికి మాత్రమే పాప పరిహారం.

అపర్ణాహం మ్రోగు జేగంట స్వామి ఏకాంత ధ్యానానికి సూచిక. ఆ తరువాత పర్ణశాల దరిదాపుల్లోకి ఎవరూ రాకూడదు. వస్తే, స్వామి శాపానికి గురికాక తప్పదు.

స్వామి దర్శనం లభించని అశేషభక్తకోటి గద్గదంగా విలపిస్తూ, రెండు చెంపలేసుకొని, కనిపించని స్వామిని మనసులోనే తలుచుకొంటూ తెచ్చినవన్నీ అక్కడే స్వామి అనుగ్రహానికై అర్పణజేసి కదిలి పోతుంది.

మూన్నెళ్ళ క్రితం ఆ పల్లెకు వేంచేసిన అంతర్ధాన స్వాములవారి మహిమ ఓ పక్షానికి యోజనం మేరకు వ్యాపించింది.

దీర్ఘకాలిక వ్యాధిపీడితులను స్వాములవారు చిటికెడు విభూతి విస్తారు. అదిదైవకరుణా వరప్రసాదంగా స్వీకరించి, సాంబ్రాణి పొగతో, కర్పూరహారతితో, ముప్పొద్దూ, ముణ్ణాళ్ళు తులసీదళంతో స్వీకరిస్తే సమస్తవ్యాధి విముక్తి నొందుతారు.

వైరాగ్యంలో కుదించుక పోయేవారికి మంత్రోపదేశం చేస్తారు. వేకువనక్షత్రం కన్పించినవేళ, అభ్యంగనస్నాన మాచరించి, యిష్టదైవాస్తుతి దండకం పఠించి, కర్పూర నీరాజనాన్ని మూడు మార్లు తాకి, స్వామి వుపదేశించిన మంత్రాన్ని లోలో మూటావదికొండుసార్లు పఠించాలి. అప్పటికి వేకువరేఖలు తూరుపుకొండలమీద ప్రయాణ సన్నాహాలు ముగించుకుంటాయి. అలా మూటపదకొండు రోజులు నిగ్రహంతో చరిస్తే, వైరాగ్యవిముక్తి చేకూరడమేకాక, భోగభాగ్యాలు కూడా లభిస్తాయి.

అష్టదరిద్రుల కాలయమైన మానవాళిని స్వాములవారు ఎన్నడోగాని పలుకరించరు. ఆ చూపులకు ఎవరూ వ్యాఖ్యానం చేయకూడదు. రోజూ ఓ ఝాముసమయం తల్లక్రిందులుగా నిల్చొని స్వామి నామాన్ని తన్మయీభావంతో జపిస్తే, జీవితం సిరిసంపదలతో విలసిల్లుతూ వైభవోపేతంగా సాగిపోతాయి.

శుభసిద్ధికి, సంతాన ప్రాప్తికి స్వామి సేవలో ఓ రోజు చరించి తరించాలి. స్వామి పాదారవిందాన్ని కుసుమలతో తుడిచేసి, సుగంధద్రవ్యాలతో కడిగి, మున్నూరు ముద్దాడాలి స్వామి కటాక్షాన్ని యాచిస్తూ. సంధ్యారాగంలో స్వామి ఏకాంత వుపాసనలో సహకరించాలి. ఆ సేవలో స్వామి మనసు రాగరంజితమయితే మునినాడు నందివర్ధనా లను మంత్రించి యిస్తారు. వాటిని తలలో తురుముకుంటె కోరిక తీరేదే, జీవితం రాగప్రఫుల్లమవుతుంది.

"భక్తాగ్రేసరా, యిప్పుడేం చేయను" పర్ణశాల బయట భక్తకోటి కానుకలు లెక్కించుతున్నతనితో దీనంగా అంది మంగళ.

"దేవీ ప్రాంజలీ సన్నాహం కుమారీ..." శిష్యాగ్రేసరుడు చిర్నవ్వుతో పలికారు.

మంగళ తలుపు తీసి స్వామి ఎదురుగా వచ్చింది. ధ్యాన సముద్రంలోంచి బయటికొచ్చిన స్వామి దోసిలినిండా గులాబీరేకులు తోడ్కొని, వాక్కుకట్టే తారనిసుస్తున్నాడు.

మంగళ అయోమయంగా చూడసాగింది. తను చెప్పాలనుకున్నది చెప్పలేక పోతూంది. నోరు పెగలడం లేదు. ప్రశ్నించడం భావ్యమో, కాదో వూహాతీతంగా వుందామెకు.

మంగళ ఆ గ్రామంలోని ఒక బ్రాహ్మణుని కుమార్తె. పెళ్ళయింది. కాని భర్తకు రైలు ప్రమాదంలో దాపురించిన అంగవైకల్యానికి ఆమె యవ్వనం విస్తార లేకపోయింది. ఆశలు, ఆనందాలు, కన్నీళ్ళు కార్చాయి. యీ వైరాగ్యం మంగళ కంటే ఆమె భర్తనే అధికంగా క్రుంగ

---

యింట్లో నాకు లేదు వదినా. అన్నింటికి విసుక్కోవడం తిట్టడం, కొట్టడం, నా పొడే గిట్టడంలేదాయనకి

'మరి శ్రీవారంతో మంచివారంటూ నువ్వు వ్రాసిన ఉత్తరం ..' రాధ మాటలకు అడ్డువస్తూ వుండలేక అడిగింది మాలతి

'ఉన్నది వ్రాస్తే మీరంతా బాధపడ్తారని తెలుసు. ఒక్కగానొక్క కూతురిలావుందని తెలిస్తే అమ్మ గుండె ఆ క్షణాన్నే ఆగిపోతుంది. నేను మీకు వ్రాసినదంతా నా ఊహాగానం వదినా. నేను కన్న పగటి కలలు. అయినా యిప్పుడు మాత్రం ఏమయింది? ఆయన నిజంగానే మంచివాడు. నేనే ఆయనకి తగను వదినా. నేనే ఆయనకి తగను" అంటూ మాలతి ఒళ్ళో మొహం దాచుకొని బావురుమంది రాధ.

నోట మాటరాకుండా నిర్ఘాంతపోయింది మాలతి.

★

టించిది. భార్య ఎదురుగా విర్భోవడం అతనికి హృదయ విదారంగా పరిణతి చెందింది. తన అసమర్థతలోంచి పెల్లుబికిన మనోవ్యాకులతతో పిచ్చివాడై యిల్లు విడిచి వెళ్ళిపోయాడు ఎక్కడి కెళ్ళాడో తెలీదు. క్షేమంగా వుందీ. లేనిదీకూడా తెలీదు. భర్త క్షేమంగా వుండాలని, తిరిగి రావాలని మంగళ కోరిక. అందుకోసమే ఆనాడామె స్వామి సేవకు అంకితమయింది.

కొన్ని నిముషాలు శూన్యంలోకి జారిపోయాక, స్వామి తలెత్తి భృకుటి కదిలించాడు.

"స్వామీ...దేవి వుపాసనానికి సర్వసన్నాహాలు గావించాను." తలొంచుక అంది మంగళ.

"జీవోం...ఇష్టపల సిద్ధిరస్తోం...హోం .ఓం ...హ్రీం ... మంమమ ... మం..." అంటూ పద్మాసనం పై నించి లేచి. పిడికిట గుప్పిస్తూ...

"దేవీ...జగజ్జననీ...జ్జననీ...జ్జన . జ్జన ... జన...సన...సన...రాప ప్రదాయినీ...నీనీ ... నివే ... మంగళాత్మే నమః ఓం ... నముం..." అంటూ ఏకాంత మందిరం కేసి నడిచారు.

ఏకాంత మందిరంలోకి ముఖ్యపరిచారికకు తప్ప వేరెవరికీ ప్రవేశం దొరకదు.

మంగళ స్వామి వెనుకగా భయభక్తి ప్రమత్తురాలిగా అడుగేసింది మందిరంలోకి.

చుట్టూ నీలిరంగులోని ముఖమల్ తెరలు. నేలపై ఖరీదైన తివాసి, ఓ పదిదాకా గుండ్రని గాలి దిండ్లు వున్నాయి.

ఓ ప్రక్కగా బల్లమీద పొడుగాటి బంగారు పాత్రనిండా అరుణ వర్ణిమలో ఓ ద్రవం, వెండి పళ్ళెంలో సుగంధద్రవ్యాలు, వున్నాయి.

స్వామి నియమితస్థలంలో తపోభంగిమలో కూర్చొని కొన్ని నిముషాలు ఏవో మంత్రాలుచదివి, చేయివిదిల్చి మంగళ కేసి కన్నెత్తి చూశారు.

ఆచూపులోని భావానికి అర్థం ముందుగానే తెలుసుకొన్న మంగళ తదనుగుణంగా వెండి పళ్ళెంలోని అగరువత్తిల్ని వెలిగించి స్వామికిహారతి పట్టింది. సాంబ్రాణిధూపం వేసింది. సుగంధ ద్రవ్యాన్ని స్వామిహస్తయుగళి, పాదాలకుపూసి, వాసలు చుంబించింది.

స్వామి సాదరంగా కనురెప్పలెత్తి. "మంగళా, నీ బాహ్యావర్తనకు మా మనసు రాగరంజితమవుతుంది. నీయిచ్ఛాఫలసిద్ధికై . విశాకాంత బంధుర విపిలకుంతలాల ఛాయ . రోదసీకుహరాంతరంలో వ్యాపించి, స్థావర జంగమ ప్రకృతిని క్రమ్మి నీలి పయ్యెదగా మారిన వేళ . మాతృగర్భంలోని శిశువునై నిల్చొని దేవీస్తోత్ర రాగాలాపన ఆలపిస్తాను.

"స్వామీ..."

"అవును, మంగళా. ఐహిక వాంఛా పీడిత జనాళికేగాని, జగద్విఖ్యాతిగాంచిన మాటోటియంత్రాతీత మంత్ర, తంత్ర మహిమారూపునికి అసాధ్యమైనదేదీ అద్యంతాలలో గన్పడదు. తోడుగా నీవుంది, నీడపై తరిస్తే నీ యిచ్ఛ' గంభీరంగా అన్నారు.

"అనుగ్రహం స్వామి." మంగళ హస్తయుగళి ముకుళించింది.

స్వామి, ప్రేమగా మంగళ కురులను తారుతూ "ప్రస్తుతం ఫలరసాయనాహారానికి సన్నాహాలు పూర్తిగావించు" అన్నారు.

మరునిముషం మంగళ రకరకాల ఫలరసాలు తీసుకొచ్చింది.

స్వామి గాలిదిండ్ల మధ్య కూర్చొని, ఒక్కొక్క పాత్ర నందుకొంటూ మంగళను తదేకంగా చూడ సాగారు. మంగళకా చూపులు ఏదోలా వున్నాయి. నిర్వచించు కోవడానికి భయమేసింది.

"మంగళా..."

"స్వామి..."

"మమ్మల్ని ఈనాడెందులకో దేవి అవహిస్తుంది. నీవు చలించకుమీ మాటలాడనూ కూడదు. నోరు మెదిపితే దేవి అనుగ్రహానికి మారుగా ఆగ్రహాన్ని వర్షిస్తుంది సుమా..."

'చిత్తం స్వామీ..." అంది మంగళ జరుగు నున్నది ఆమె వూహా కతీతంగా వుంది.

స్వామి బంగారు పాత్రలోని ద్రవాన్నందుకొని పూర్తిగావించి. తడబడే అడుగులతో వొక్కొక్క అడుగే ముందుకేస్తూ మంగళను సమీపించాడు.

అర్థం స్ఫురించని యీ వాతావరణానికి మంగళను భయం అవహించింది. తడబాటుతో స్వామి చేరువగా నిలుచుంది.

రాస పంకోభానికి గురౌతున్న స్వామి ముఖ పర్చస్సు అరుణ వర్ణాచ్ఛాదితమైపోయింది.

చుట్టూరా నిశ్శబ్దం తాండవం చేస్తూంది.

శిష్యకోటి భిక్షాటనకు పల్లెను దర్శించబోయారు.

స్వామి మత్తుగా మంగళనుచూస్తూ రెండు చేతులతో...

మంగళ ప్రూస్పడిపోయింది. ఒళ్ళువెల్లా వణుకారంభమయింది. ఆమె విచలిత మానసపథంలో ఏదోభావం సుడిగాలిలా లేచింది. భక్తి ఆవిరయింది. సహనం తునకలయింది. చేయెత్తి బలంగా స్వామిచెంపను 'ఛెళ్' మన్పించింది

తన అనుభవంలో కలగని యీ హఠాత్పరిణామానికి, స్వామి వులిక్కిపడ్డాడు. తలవిదిల్చి మంగళను క్రూరంగాచూసి, విసురుగా గాలిదిండ్ల మీదకునెట్టి తలుపులు బిగించాడు,

గది లోపల చీకటి...

చీకటి లోపల గది...

మరునాడు వుషోదయాన—

స్వామిదర్శనార్థం కొన్కలతో వేంచేసిన అశేష భక్తకోటి పర్ణశాల వెలుపల ఎంతసేపు నిరీక్షించినా ఎవరూ కన్పించకపోయేసరికి, అనుమానాస్పదంగా లోనికి నడిచారు.

పర్ణశాలలో ఎవరూలేరు.

ఓ మూలగా . ఖాళీచేసిన సారాసీసాలు, నకిలీ గడ్డం, గుబురుతల వెలవెలబోతూ కన్పించాయి

స్వామి ఏకాంతమందిరంలో-

ముఖమంతా రక్కివేయబడిన మంగళనివస్త్రయై కొరితని వుంచబడివుంది. శవపరీక్షలో - మంగళ గొంతుపిసికిన తర్వాతే కొరితని వేయబడిందని స్పష్టమైంది !!!

★

# అరణ్యంలో ఆరాధన

## — కందాళై రాఘవాచార్య

అరుణోదయ రుధిర కాంతుల్లో,
అరణ్యాన పిల్ల వాయువుల్లో,
నల్లని బండరాళ్ళల్లో,
గజిబిజిగా అల్లుకొనిన తీగెలలో
రాధా మనోహరుని పాలరాతి
ప్రతిమ పడివుంది.
ముఖములో జీవకళ లూరుచున్నను,
పెదవిపై మురళి పలికిన ట్లున్నను
కొల్లలు కొల్లలుగా ఊంకాయలు
ఫెళ్ళుమని ప్రమోగే
నగరాలలోని ఆలయాల లోనికి
రాలేకపోయాడు.
ఓహో. రాయలనాటి ఏ శిల్పి
ఉలినుండి జల్లుగా కురిసిన
సుందర ప్రతిమ రాజమోం!
దీపం లేదు.
ధూపం లేదు
అరచి అరచి నోసే
ఆరాధన లేదు
మంత్రపుష్పాలు శూన్యం
పత్ర పుష్పాలు శూన్యం
జగతిలో చీకటి జనించింది
అడవిలో కార్చిచ్చు రేగింది
కాలిన గంధపుద్రూను ధూమంలో
మాధవుడికి దీపారాధన జరిగింది
గోపాలా! నీ కివే మా హారతులు
యదుబాల నీ కివే మా జోహార్లు
అంటూ అడవి ఘోషించింది
కాలుచు మెలికలు తిరిగే తీవలు
వల్లె వల్లెయని తాడు తెగిన
జేగంటవోలె నేల కొరిగాయి
గంధపు చెట్లు అంతిమ శ్వాసవరకు
ఆరాధన జరిపి భస్మమైనాయి.